# "లోకం తీరు"

—గూడ శారద

ప్రియమ్మో! ఇంకేముందిరో దేవుడో..!

అనుకున్నంతా జరిగింది. కొంప మునిగింది ఇంక దిక్కేదిరా భగవంతుడా! ఇంటికి పెద్దదైనా ఆడకూతురు నేనొద్దన్నా కొద్దీ పైకి చదివించారు. ఆ డిగ్రీ కాస్తా వొచ్చాక ఇంక ఇంట్లో కుర్చోబెట్టి సంబంధాలు వెతకమంటే పెళ్ళికుదిరేదాకా కాలక్షేపాన్నికంటూ ఉద్యోగంలో చేర్పించారు. ఇంకేం? తండ్రి అలుసు చూసుకొని అది కాస్తా నెత్తికెక్కి కూర్చుంది ఇప్పుడు కొంప ముంచింది. బుడి బుడి దీర్ఘాలు తీస్తున్న అనసూయమ్మ కేకలు విని, పెరట్లో మాతి దగ్గర స్నానానికి నీళ్ళు తోడుకుంటూన్న రఘునాథంగారు హడవుడిగా పరుగెత్తుకొచ్చారు, 'ఏం జరిగింది'? అంటూ, 'ఇంకేవుంది? జరగాల్సిందంతా జరిగింది. "మీ ముద్దుల కూతురు చేసిన ఘనకార్యము చూశారా"? ఎవడితోనో పార్క్‌లో కబుర్లు చెప్పకుంటూకూర్చుంటట మన పక్కింటి పార్వతిఉంది చూడండి. అది నిన్న సాయంత్రము పార్క్‌కు వెళ్ళిందట.

"ఎవరమ్మా అతడు అని అడిగితే మా ఆఫీసులోనే పని చేస్తాడు అతడూ. అందిట, ఈరోజు ఉదయము పార్వతి అందినాతో ఏమ్మా అనసూయమ్మా మీ అమ్మాయి మగవాళ్ళతో కూడ స్నేహం చేస్తుందా? అంది ఇంకేం! మన పరువు కాస్తా గంగలో కలిసినట్లే మరి వీధిలో తలెత్తుకు తిరగనక్కర్లేదు. "ఆనాడు నామాట వినకుండా దాన్ని చదివించి ఉద్యోగంలో చేర్చినందుకు తగిన శాస్తి జరిగింది లెండి—' పెళ్ళి కావలసిన పిల్ల లక్షణంగా ఇంట్లో కూర్చొని పనిపాటా నేర్చుకుంటుంది అంటే విన్నారా...' ఈ ధోరణిలోనే వాక్ప్రవాహాన్ని కొనసాగిస్తుంది అనసూయమ్మ

సన్నగా కూని రాగం తీస్తూ చేతిలో బ్యాగ్ ఊపుకుంటూ గుమ్మంలో అడుగు పెట్టిన మాధవిముందు గదిలో కూర్చుని శాపనార్థాలు పెడుతూ ఏడుస్తున్న తల్లినీ చూసి ఠక్కున ఆగిపోయింది తలెత్తిచూసిన తండ్రి ఆమెను రమ్మని పిలిచి ప్రక్కన కుర్చోబెట్టుకున్నాడు. "ఏమ్మా మాధవి అమ్మ అంటూన్న మాటలునిజమేనా? అంటూ నెమ్మదిగా ప్రశ్నించాడు రఘునాథం కూతురు వంకిచూస్తూ

"ఏమిటి నాన్నా" మీరు అంటుంది నాకు అర్థంకావటంలేదు నిన్న నువ్వు పార్క్‌లో ఎవరితోనో కబుర్లుచెప్పకుంటూ పార్క్‌లో కుర్చున్నావట అందుకని మీ అమ్మ గొడవ చేస్తుంది (కూతురు వ్యక్తిత్వం ఏలాంటిదో రఘునాథంకు బాగా తెలుసు కాబట్టి, మెల్లిగానే అడిగాడు.

ఓ అదా అసలు సంగతి! (అమ్మకోపం ఇందుకే కాబోలుఅనుకుంది) సంతోషంగా మాధవి. నాన్నగారు ఆ విషయం మితో నిన్ననే చేబుదామని మర్చిపోయాను, అందుకే అన్నారు కాబోలు "ఆలస్యం అమృతం విషం" అన్నారు. అతడు మా ఆఫీసులోనే పని చేస్తాడు. అతనిపేరు వాడ. 'అబ్బ ఎంత చక్కని పేరు మనిషికూడ చాలమంచివారండి అతనికి లత అనే చెల్లెలు ఉండేదిట పాపం! ఆ అమ్మాయి టైఫాయిడ్ జ్వరంతో చనిపోయిందట అతనిచెల్లెలు పోలికెలు నాలోఉన్నాయట అస్తమానం నన్ను చూస్తు కన్నీరుపెట్టుకుంటాడు నన్ను చెల్లి అని ఎంతో అప్యాయంగా పిలుస్తారు. నిజంగా నన్ను ఒక్కరోజు కూడ చూడకుండాఉండ లేడు నిజంగా ఇలాంటి అన్నయ్య దొరకటం నాఅదృష్టమే అనుకోవాలి అతనిని ఈ రోజు మన ఇంటికి పిలకవద్దామనకున్నాను కాని తల నొప్పి గా ఉందని వెళ్ళిపోయాడు.

చిరునవ్వుతో చెప్పకు పోతూన్న కూతురు కేసి అవమానంగా చూసింది అనసూయమ్మ. 'ఇంక చాల్లె కట్టిపెట్టు కబుర్లు ఇంకా నన్ను అబద్ధాలతో నమ్మించాలని చూస్తున్నావా? తల్లి అంటున్న మాటలతో మాధవికి ఎలా చెప్పాలో తెలియలేదు దీనికి కారణం ఆ పార్వతి అమ్మకు లేనిపోని మాటలు కల్పించి చెప్పి ఉంటుంది. అందుకే తను నిజం చెప్పిన అమ్మ నమ్మలేదు ఛీ! ఛీ! ఇలాంటి చీడపురుగులు సంఘంలో ఎక్కడైనా ఉంటారు కాబోలు కల్లిబొల్లి లేని కబుర్లు చెప్పి అమాయకులైనా అబలల జీవితాలే నాశనం చేస్తారు

[తరువాయి 21వ పుట]


జాతి జాగృతికి

జీవన సాఫల్యానికి

**ఉజ్జీవన**

(మానవాభ్యుదయ పరమైన)

మాసపత్రిక

చదవండి, చదివించండి

సంవత్సరచందా : రు 10 లు

విడిపత్రిక ఒక రూపాయి

వివరములకు :

ఉజ్జీవన, 79 మెహిదీపట్నం

హైదరాబాదు-28

(15వ పుట నుండి)

"నా ఆత్మసాక్షిగా చెప్తున్నానమ్మా" నిజంగా నేను అతన్ని అన్నయ్యగానే భావించుకుని అతనితో మాట్లాడుతున్నాను. నామాట వినమ్మా అతనిపై నాకు ఏ దురుద్దేశ్యము లేదమ్మా. "చెల్లెలు అన్నయ్య ప్రక్కన కూర్చున్నా" అది తప్పుగానే భావించిన వాళ్ళకు సమాధానం ఏం చెప్పగలం. "జాన్లేవే చేసింది. చాలక మళ్ళీ తప్పిపుచ్చుకోవడమెందుకు నువ్వు అన్నయ్య అని చెప్పినంత మాత్రాన ఊరుకుంటారనుకున్నావా? — అయినా నిన్ననేం లాభం లే! నువ్వింతదాకా రావడానికి కారణమైన మీ నాన్ననాలిగాని...... ఇలా సాగిపోతూన్న ఆమె ధోరణి 'అమ్మా!' అన్న మాధవి అరుపుతో ఆగింది!

అమ్మా! నాపై నీకు ఆ మాత్రం నమ్మకం లేదామ్మా! తల్లి వేస్తూన్న అభాండాలకి క్రుంగిపోతూన్న మనసుతో బాధగా అంది మాధవి. నువ్వు అతన్ని అన్నయ్యగా భావించుకున్నంత మాత్రన నలుగురూ నమ్మొద్దూ? 'ఇంతకీ ఈ వయస్సులో ఇలాంటి కష్టాలు మాకు రాసిపెట్టి ఉన్నాయి.'

'అంటే నేను చెప్పేది నువ్వు నమ్మవన్నమాట అంటూ — చ్రున లేచింది మాధవి. 'ఛీఛీ! చివరికి కన్న కూతుర్నే అనుమానించే స్థితిలో ఉన్నావు నువ్వు' మరి కోపంతో మాట రాలేదు మాధవికి. చివాల్న లేచి చెప్పులు తొడుక్కొని ఇంట్లోంచి వెళ్ళిపోయింది.

సాయం సంధ్యలో నది మీది నుండి వస్తూన్న చల్లటిగాలి హాయిగా ప్రాణం పోస్తున్నట్టుంది. తలెత్తి చూస్తే విశాలమైన నీలాకాశం. అందులో యెక్కడికో గుంపులు గుంపులుగా తరలిపోతున్న తెల్లమబ్బులు వుండి వుండి దార్లు తిర్చి గూళ్ళకి పరుగు పెడుతున్నాయి. టాంక్ బండ్ అంతా వ్యాహ్యాళికి వచ్చిన రకరకాల మనుష్యులతో ఐస్ క్రీముతో— వేరుశనగ పప్పులూ వగైరా అమ్మే వాళ్ళతో చక్కా ముస్తాబై వచ్చి ఆటలాడుతూన్న పిల్లలతో కలకల్లాడుతూ నేత్రపర్వంగా ఉంది. గాయపడిన మనస్సుతో వచ్చిన మాధవి ఒక చివర ఖాళీగా ఉన్న బెంచీ చూసుకొని నీళ్ళకేసి చూస్తూ కూర్చుంది. మనిషి మనసు మహా చిత్రమైనది. ఒంటరిగా వున్నా ఒక్కొక్కసారి హాయిగా అద్భుతంగా ఉంటుంది. ఒక్కొక్కసారి పదిమందిలో తిరుగుతున్నా సరే చుట్టూ యెవరూ లేనట్టు యేకాకిగా ఎడారిలో నిలబడి దిక్కులు చూస్తున్నట్టు అన్పించి పిచ్చివాళ్ళను చేస్తున్నది. ఈ సంఘటన మాధవిని అలాగే చేస్తుంది.

"హే భగవాన్! ఆడపిల్లగా జన్మించటం కన్నా అడవిలో మ్రానై పెరిగింది మేలు. మాధవి అన్న పిలుపుతో ఉలికి పడి వెను దిరిగి చూసింది. 'ఏమ్మా మాధవి ఏమైయింది అలా ఉన్నావు వంట్లో బాగలేదా! అంటూ శ్రీనివాసు ప్రశ్నించాడు.' అన్నయ్యా! అంటూ మాధవి వెక్కి వెక్కి ఏడ్వసాగింది. అన్నయ్యా నీతో మాట్లాడం ఈ రోజు ఆఖరిసారి— అంటూ మళ్ళీ వెనుదిరిగి అన్నయ్యా ఈ చెల్లిని ఎప్పుడు జ్ఞాపకం ఉంచుకొంటావు కదూ! అంటూ వెళ్ళిపోయింది. మామ చందమామ మచ్చ ఉన్న నిన్ను మెచ్చుకొందుకే మచ్చ లేని నన్ను లేని మచ్చ వేసేరే! అంటూ ఎక్కడో వినిపిస్తుంది. మాధవి పాట వింటూ అలా శూన్యంలోకి చూస్తూ నిలబడిపోయింది. ★

## కాలం కలిసి వస్తే

—కొలనుపాక మురళీధరరావు

కూటికి గతిలేనివాడు
కృటిలో కోటీశ్వరుడవుతాడు
నడుముకు బట్టలేనివాడు
నాణ్యమైన సూటు వేసుకుంటాడు
ఏమి తెలియనివాడు
ఎమ్మెల్లే అవుతాడు
అ ఆ లు రానివాడు
అమాత్యుడవుతాడు
అందరికి గులామైనవాడు
అందరితో సలాములు చేయించు
కుంటాడు
ఎవరికీ అక్కరకురానివాడు
ఎవరికీ అందని అంతస్తు కెడతాడు
మహిషిగా బ్రతికినవాడు
'మనిషి'గా బ్రతుకుతాడు
ఇదంతా ఎప్పుడు ?
కాలం కలిసి వచ్చినపుడు
అపుడు—
వాడు పట్టిందల్లా బంగారం
చేసేదంతా వ్యవహారం
నాటివట్టి మాటలే
నేడు వేదవాక్యాలు
అప్పటి గరీబు
ఇప్పటి నవాబు
కటికనేలపై కాలిడినవాడు
కారులేందే కాలు సాగించలేడు
బొంత పరచుకొని పడుకున్నవాడు
'ఫోం' బెడ్ లేందే పడుకోలేడు
గరంచాయ్ కొరకు పాటుపడినవాడు
బీరు, బ్రాందీలలోగాని తృప్తిపడడు
సన్మాన సభలూ, గౌరవవిందులూ
చివరకు అంతిమ యాత్రకూడ
ఆర్భాటంలో చేస్తాడు
ఇదంతా ఎపుడు?
కాలం కలిసి వచ్చినపుడు.